
# యూనిట్ 3 12. మట్టితో చేసిన మాణిక్యాలు




సంక్రాంతి పండుగ వచ్చింది. గౌతమివాళ్ల ఇంట్లో బొమ్మల కొలువు పెట్టాలనుకున్నారు. అందుకోసం గౌతమి తాతయ్యను బొమ్మలు కొందామని అడిగింది. తాతయ్య, గౌతమి కలిసి బొమ్మలు కొనడానికి బజారుకు వెళ్ళారు. దారిలో ఒకచోట రంగురంగుల బొమ్మలు కనిపించాయి.

గౌతమి : తాతయ్యా! ఈ టెలిఫోను, రిమోట్ బొమ్మలు చూడండి. ఎంతబావున్నాయో!



తాతయ్య : అవి ప్లాస్టిక్‌తో చేసిన బొమ్మలు.



గౌతమి : తాతయ్యా ఈ ఏనుగు బొమ్మలు చూడండి. ఎంత నున్నగా వున్నాయో!

తాతయ్య : ఇవి కొయ్య బొమ్మలు. మన రాష్ట్రంలోని నిర్మల్, కొండపల్లి, ఏటికొప్పాక ప్రాంతాలు ఈ బొమ్మలకు ప్రసిద్ధి చెందాయి.



గౌతమి : తాతయ్యా ఈ బొమ్మలు చూడండి. ఎంత బావున్నాయో! ఇవి కొందాం తాతయ్యా.

తాతయ్య : ఇవి మట్టితో చేసిన బొమ్మలు. ఇవి అన్నింటికన్నా చౌక. పర్యావరణానికి ఏ మాత్రం హాని కలిగించవు.

గౌతమికి ఆ బొమ్మలు చాలా నచ్చాయి. వాటిని కొనుక్కొని ముందుకు కదిలారు. కొంచెం ముందుకు వెళ్లాక అక్కడ ప్రమిదలు రకరకాల ఆకారాలలో కనిపించాయి. తాతయ్యా! అవి కూడా కొందాం అంది గౌతమి. 'ఈ ప్రమిదలు కూడా మట్టితో చేసినవే, తెలుసా!' అన్నాడు తాతయ్య. గౌతమికి ఆశ్చర్యం వేసింది.




not to be republished






కావలసిన అన్ని బొమ్మలూ కొనుక్కుని ఇంటికి వచ్చారు. తాను తెచ్చిన బొమ్మలు, అంతకు ముందు తన దగ్గరున్న బొమ్మలతో బొమ్మలకొలువు పెట్టింది. గౌతమి పెట్టిన బొమ్మల కొలువు చూడండి.








గౌతమి బొమ్మల కొలువులో ఏమేమి పెట్టింది? వాటి పేర్లు చెప్పండి. మీరు ఎప్పుడైనా బొమ్మలకొలువు పెట్టారా? మీరైతే ఏయే బొమ్మలను బొమ్మల కొలువులో పెడతారు?



మట్టితో బొమ్మలే కాకుండా ఇంకా ఏమేమి చేస్తారో చెప్పండి.

కింది బొమ్మలను చూడండి. వీటిని ఏమంటారు? ఇవి దేంతో తయారు చేశారో తెలుసా? ఎందుకు ఉపయోగిస్తారో చెప్పండి.














ఇలాంటి మట్టితో చేసిన వస్తువులు మీ ఇంట్లో కూడా ఉన్నాయా? వాటి పేర్లు తెలుసుకొని చెప్పండి.



మనం మట్టితో చేసే వస్తువుల గురించి తెలుసుకున్నాం కదా! కుండలు, కూజాలు, రంజను, బాన వంటివాటిలో నీటిని నింపుకొని వాడుకొంటాం. వేసవికాలంలో వీటిలోని నీరు చల్లగా ఉంటుంది. మన రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలో తయారయ్యే రంజనులు ప్రసిద్ధమైనవి. ఐతే మట్టిపాత్రల్లో వడ్లు, జొన్నలు వంటి ధాన్యాలను కూడా నిలవచేస్తారు. పశువులు నీరు తాగడానికి పెద్దపెద్ద మట్టితొట్టెలను ఉపయోగిస్తారు.

మట్టితో చేసిన ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తారు. దీపావళి పండుగకు ఇంటింటా దీపాలను రంగు రంగుల ప్రమిదల్లో వెలిగిస్తారు. పూలకూండీలలో మట్టిని నింపి చిన్నచిన్న మొక్కలను పెంచుతారు. ఈ పూలకూండీలు కూడా మట్టితో చేసినవే.

### మీకు తెలుసా?




వినాయకచవితి పండుగకు వినాయకుని ప్రతిమను మట్టితో లేదా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేస్తారు. అయితే మట్టితో చేసిన ప్రతిమనే మనం వాడాలి. ఎందుకంటే మట్టిప్రతిమను నీటిలో వేసినప్పుడు నీళ్ళలో కరిగిపోతుంది. నీరు కలుషితం కాకుండా ఉంటుంది.

© SCERT not to be republished







ఇలాంటి మట్టిపాత్రలు, కుండలు ఎలా తయారు చేస్తారో మీకు తెలుసా? రాజయ్య మట్టిని తెచ్చి కుండలు తయారుచేస్తాడు. రాజయ్య ఎలా తయారు చేస్తాడో కింది చిత్రాలు చూద్దామా!



కుండలు చేయడానికి రాజయ్య బంకమట్టిని తెస్తాడు.




బంక మట్టిలో నీళ్లు పోసి నానబెట్టి కాలితో చాలాసేపు తొక్కి మెత్తగా చేస్తాడు.




మెత్తని మట్టిముద్దను తీసుకుని కుమ్మరి సారెపైన పెట్టి తిప్పుతాడు. చేతితో కుండ ఆకారాన్ని తయారు చేస్తాడు.



సారెమీద తయారైన కుండను సరైన ఆకారం వచ్చేలా చెక్కతో చేసిన **సలపతో** కొడతాడు.



తయారైన కుండలను మొదట నీడలో ఆరనిచ్చి చివరకు ఎండలో ఆరబెడతాడు.



ఎండకు ఆరిన కుండలను ఆవంలో పెట్టి కాలుస్తాడు.

© SCERT not to be republished






ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

ఇలా తయారైన కుండలు, కూజాలు, రంజనులు, కుండీలు మొదలయిన వాటిని సంతలో లేదా బజారులో అమ్ముతారు. కుండలను కొనేటప్పుడు వాటిపై వేలితో కొడితే టంగ్, టంగ్‌మని చప్పుడు వస్తేనే కొంటారు. అలా ఎందుకు చేస్తారో ఆలోచించండి.



మట్టిపాత్రలు చాలా శ్రేష్ఠమైనవి. మన పూర్వీకులు మట్టిపాత్రలనే అధికంగా వాడేవారు. వీటి ఖరీదు కూడా చాలా తక్కువ.



మట్టితో రకరకాల వస్తువులు తయారుచేస్తారు. వాటిని మనం ఉపయోగించుకుంటాం. గౌతమి ఒకసారి వాళ్ల బంధువుల ఇంటికి వెళ్లింది. వాళ్ల ఇంట్లో రకరకాల వస్తువులను చూసింది. ఆ వస్తువులు ప్లాస్టిక్, అల్యూమినియం, మట్టి, ఇనుము, స్టీలు, కర్ర మొదలయిన వాటితో చేసినవి. ఆమె ఏమేమి వస్తువులను చూసి ఉంటుంది? అవి వేటితో తయారైనవో కింది పట్టికలో రాయండి.

| క్ర.సంఖ్య | చూసిన వస్తువులు | అవి వేటితో తయారైనవి '✓' పెట్టండి. | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | స్టీలు | ప్లాస్టిక్ | అల్యూమినియం | మట్టి | కర్ర | ఇనుము |
| 1. | బకెట్ | | ✓ | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

ఇళ్ళలో వేటితో తయారుచేసిన పాత్రలు ఎక్కువగా వాడుతున్నారు?

ఇళ్ళలో వేటితో తయారుచేసిన పాత్రలు తక్కువగా వాడుతున్నారు?

మట్టిపాత్రల వాడకం ఎందుకు తగ్గింది?

© SCERT not to be republished





## అబ్బో ఎంత బాగున్నాయో!

గౌతమి వాళ్ల బంధువుల ఇంట్లో రకరకాల కూరగాయలను, పండ్లను చూసింది. ఎంత బాగున్నాయో అనుకున్నది. వాటిని తీసుకొని చూసింది. ఆశ్చర్యపోయింది. ఎందుకో తెలుసా! అవన్నీ మట్టితో చేసి, రంగులు వేసినవి. ఆ బొమ్మలను మీరూ చూడండి. వీటిని మీరు కూడా తయారు చేయవచ్చు. బంకమట్టిని తీసుకొని నీళ్లతో కలపండి. మెత్తటి, ముద్దగా చేయండి. దాంతో కూరగాయలు, పండ్ల బొమ్మలను తయారు చేయండి. రంగులు వేయండి.




### కీలక పదాలు

| | | |
|---|---|---|
| 1. బొమ్మల కొలువు | 2. మట్టిబొమ్మలు | 3. మట్టిపాత్రలు |
| 4. బంకమట్టి | 5. కుమ్మరిసారె | 6. సలప |

### మనం నేర్చుకున్నవి

- ★ మట్టితో కుండలు, రంజనులు, కూజాలు, పూలకుండీలు, ప్రమిదలు మొదలయినవి తయారుచేస్తారు.
- ★ బొమ్మల కొలువులో మట్టితో చేసిన బొమ్మలను కూడా పెడతారు.
- ★ వినాయకచవితి పండుగకు మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పెట్టాలి.
- ★ బంకమట్టితో కుమ్మరి సారెను ఉపయోగించి కుండలను తయారు చేస్తారు.
- ★ మన పూర్వీకులు మట్టిపాత్రలనే అధికంగా వాడేవారు.
- ★ ఈ మధ్యకాలంలో మట్టిపాత్రల వాడకం తగ్గింది.

### ఇవి చేయండి



### విషయావగాహన

1. మట్టితో తయారుచేసే వస్తువులకు మూడు ఉదాహరణలు చెప్పండి, రాయండి.
2. స్టీలుపాత్రలకు, మట్టిపాత్రలకు భేదాలను చెప్పండి, రాయండి.
3. మీ ఇంట్లో మట్టితో చేసిన వస్తువులు ఏమేమి ఉన్నాయి? వాటిని దేనికి ఉపయోగిస్తారు?

© SCERT not to be republished





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



## బొమ్మలు గీయండి. రంగులు వేయండి.

1. కింది బొమ్మలు గీయండి. రంగులు వేయండి.








## సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టు పని

1. సంతకు / బజారుకు వెళ్లి మట్టితో తయారుచేసిన ఏయే వస్తువులు అమ్ముతున్నారో వాటి పట్టిక తయారుచేయండి. అలాగే వాటి ధర ఎంతో తెలుసుకొని రాయండి.
2. మట్టితో రకరకాల కూరగాయలు, పండ్ల బొమ్మలను తయారు చేయండి. వాటికి రంగులు వేయండి.



## ప్రశంస


1. మట్టితో రకరకాల వస్తువులు, బొమ్మలు తయారుచేస్తారని తెలుసుకొన్నారు కదా! ఇలా మట్టితో చేసిన వస్తువులు వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ఏమిటి? మట్టితో వస్తువులు తయారుచేసే రాజయ్య లాంటివాళ్లు కలిస్తే మీరు ఎలా అభినందిస్తారు?



## ప్రశ్నించడం

1. మీ తరగతి గదికి మట్టితో కుండలు చేసే రాజయ్య, బొమ్మలు చేసే సీతమ్మ వస్తే మీరు వాళ్లను ఏయే ప్రశ్నలు అడుగుతారు?

© SCERT not to be republished



## నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | మట్టిపాత్రలకు, ఇతర పాత్రలకు పోలికలు, భేదాలు చెప్పగలను | ఔను / కాదు |
| 2. | మట్టితో కుండలను ఎలా చేస్తారో వివరించగలను. | ఔను / కాదు |
| 3. | మట్టితో రకరకాల కూరగాయలు, పండ్ల బొమ్మలు తయారుచేయగలను. | ఔను / కాదు |
| 4. | మట్టిపాత్రల బొమ్మలు గీసి రంగులు వేయగలను. | ఔను / కాదు |
| 5. | మట్టితో ఏ ఏ వస్తువులను చేస్తారో వివరించగలను. | ఔను / కాదు |
| 6. | మట్టిపాత్రలను, బొమ్మలను గురించి ప్రశ్నలు అడగగలను. | ఔను / కాదు |



